క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని ఫాజుల్‌నగర్‌లో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గుర్రం కిరణ్ మా ట్లా డారు. దాదాపు 150 మంది గ్రామస్తులు క్యాంపుకు హాజరయ్యారు. గ్రామస్తులు మల్లే శం, రాకేష్, సురేష్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజ ట ర్ కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మిరాజం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్లటౌన్: ఎస్సీ వర్గీకరణ అమలు డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహిస్తున్న 'వెయ్యి గొంతులు–లక్ష డప్పులు' మహాప్రదర్శన పోస్టర్లను శనివారం సిరిసిల్లలో ఆవిష్కరించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్, అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాసు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 7న నిర్వహించే కార్యక్రమానికి మాదిగ, ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. గుండ్రెడ్డి రాజు, ఎలగందుల భిక్షపతి, సావనపెల్లి రాకేశ్, పసుల భేష్‌కుమార్, దొబ్బల ఆనంద్, కొల్లూరి ధర్మేందర్, ఆకునూరి బాలరాజు, లింగంపెల్లి సత్యనారాయణ, వెంకట్రాములు, చిట్యాల మధు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లిలో..



బోయినపల్లి: ఏబీసీడీల వర్గీకరణ అమలుచేయాలని హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 7న నిర్వహించే వెయ్యిగొంతులు – లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అక్కెనపెల్లి ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు రూపొందించిన పోస్టర్‌ను అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, కత్తెరపాక కొండయ్య, కరుణాకర్, రాజు, మధు, శ్రీనివాస్, ప్రసాద్, రవీందర్ తదితరులు ఉన్నారు.

మట్టి నమూనాల సేకరణ



ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో జగిత్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు శనివారం మట్టి నమూనాలను సేకరించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ రైతులు వ్యవసాయ విశ్వవిద్యాలయ పొలాస విద్యార్థులు శ్రీధర్, తిరుపతి , స్నిగ్ధ, తిరుమల, సిరి, వైష్ణవి, మాధురి, మణిదీప్, రైతులు రోడ్ల కర్ణాకర్ రెడ్డి, గుంటి మహేష్, చెరుకు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్ర

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 7న ప్రతిష్ఠించనున్న అయ్యప్పస్వామి విగ్రహాన్ని శనివారం రాత్రి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి రాజు, గోపాలచారి, బిల్ల రఘు, ఈదుల రవీందర్ రెడ్డి, స్వాములతో పాటు కట్ట ఎల్లారెడ్డి, భూపతి , చక్రధర్ రెడ్డి, స్వాములు , గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేక పూజలు

మండలకేంద్రానికి చెందిన కట్ట ఎల్లారెడ్డి ఇంట్లో అయ్యప్ప స్వామివారికి అభిషేకపూజలు నిర్వహించారు. గ్రామంలో ఈనెల 7న అయ్యప్ప ఆలయం ప్రారంభంకానుంది. కార్యక్రమంలో గురుస్వాములు, బ్రాహ్మణులు, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు .

దివ్యాంగులకు బహుమతులు



బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: దివ్యాంగులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఎంఈవో కృష్ణహరి మాట్లాడుతూ దివ్యాంగులమని కుంగిపోవద్దని, ప్రతిభకు వైకల్యం అడ్డుకాదన్నారు. అర్హులైన వికలాంగ విద్యార్థులకు ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్‌ల కోసం ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రాజేశ్, కళ్యాణి, రేణుక, రోషిణి, రమేష్ పాల్గొన్నారు.

అన్నార్థులకు ఆసరాగా..

- శ్రీ సత్యసాయి నిత్యాన్న సేవాపథకం
- ఇప్పటివరకు లక్ష మందికి పైగా పేదలకు అన్నదానం
- జిల్లాసుపత్రిలో నిత్యం కార్యక్రమం

సండే స్పెషల్

సిరిసిల్లటౌన్: నిరుపేద ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లాలో అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగుల సహాయకులకు ఆకలిని తీరుస్తూ శ్రీ సత్యసాయి నిత్య సేవా సత్రం ఆసరాగా నిలుస్తుంది. నిర్వాహకులు ట్రస్టుగా ఏర్పడి ఆరేళ్లుగా నిత్యం వందలాది సంఖ్యలో పేదలకు అన్నదానం చేస్తున్నారు. మొదట సొంత డబ్బులతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా..ఇప్పుడు దాతలు విరివిగా స్పందిస్తున్నారు. నిరుపేద వర్గానికి అత్యవసర సమయంలో ఆహారం అందిస్తూ ఆకలి తీర్చుతున్న శ్రీసత్యసాయి నిత్యాన్న సేవా పథకంపై సండే స్పెషల్ కథనం..



అన్నదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు


ఆరేళ్లుగా నిత్యాన్నదానం

జిల్లాసుపత్రిలో సెప్టెంబర్ 06, 2019న శ్రీ సత్యసాయి నిత్యాన్న పథకాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన కొన్ని నెలలకే కరోనా సమయంలో కూడా రోగులు, వారి సహాయకులకు నిత్యం భోజనం పెట్టారు. రోజూ ఉదయం 7.30 గంటలకు జిల్లాసుపత్రిలోని ఇన్ పేషెంట్ల సహాయకుల వద్దకు సత్యసాయి ట్రస్టు సభ్యులు నేరుగా వెళ్లి టోకెన్లు అందజేస్తారు. రోగుల సహాయకుల సంఖ్యకు అనుగుణంగా వంటలు తయారు చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు దైవారాధన, నైవేద్యం చేపట్టి భోజనాన్ని రో గుల సహాయకులకు వడ్డిస్తారు. మొదట ఒడిదొడుకులను ఎదుర్కోగా ఇప్పుడు దాతల సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా సాగిస్తున్నా రు. ట్రస్టు సభ్యులే తలా కొన్ని డబ్బులు పోగుచేసి నిత్యాన్న పథకాన్ని ప్రారంభించారు. దాతలు వారు, వారి కుటుంబ సభ్యుల ప్రత్యేక రోజులకు విరాళాలు అందిస్తున్నారు. ఇలా రోజూ వందమంది వరకు ట్రస్టు సభ్యులు నిరుపేదలకు అన్నదానం చేస్తున్నారు.

సేవాభావం.. భక్తిమార్గం

ప్రతిరోజు ఏదో ఒక కూర..చారు అన్నట్లుగా కాకుండా వారంలో ఏడు రోజులు ఒక్కోరోజు ఒక్కో కూర, చారు, చల్ల, స్వీటు, చట్నీ, పండుతో భోజనం అందిస్తున్నారు. ఆరేళ్లుగా సుమారు లక్షమందికి పైగా నిత్యాన్నదానంలో భోజనం చేయడం విశేషం. స్వామిపై ఉన్న భక్తిని ఇలా పేదలకు సేవతో ట్రస్టు సభ్యులు తరిస్తున్నారు. ఇక్కడ వంట చేసేవారు, నిర్వాహకులు సైతం ట్రస్టులో సభ్యులే. దైవారాధన కోసం చేసే మహాప్రసాదం కాబట్టి రుచిగా..శుచిగా ఉంచడంతో భోజనం చేసిన వారు అన్నదాతలను ఆశీర్వదిస్తున్నారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు



సత్యసాయి ట్రస్టు ద్వారా నిరుపేద రోగుల సహాయకుల కడుపు నింపేందుకు ఉద్దేశించిన శాశ్వత సేవా నిత్యాన్న పథకం ఇది. ట్రస్టు చైర్మన్ కోటగిరి సుధా పూర్ణచందర్ దిశా నిర్దేశంలో నిత్యాన్నదానం చేపడుతున్నాం. రూ. 3.50లక్షలతో నిత్యాన్న సేవా పథకం షెడ్డు నిర్మాణం చేపట్టాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతాం . అందరి సహకారంతో ముందుకు వెళ్తాం.

– చీకోటి అనిల్‌కుమార్, ట్రస్టు కోశాధికారి

దాతల విరాళాలు..



దాతలు ప్రత్యేక రోజుల్లో విరాళాలు ఇస్తున్నారు. సామాజిక సేవలకు దాతలు సహకరించడం ఒక దారిగా చెప్పుకొస్తున్నారు. జిల్లా సత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని దాతలు సద్వినియోగం చేసుకోవాలి. దాతలు రూ. 2,500 చెల్లిస్తే ఒక్కరోజు, రూ. 6,వేలు చెల్లిస్తే సంవత్సరానికి ఒక్కరోజు, రూ.12వేలు చెల్లిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ముగ్గురు పేర్లపై మూడ్రోజులు అన్నదానం నిర్వహిస్తాం.

– అన్నల్‌దాస్ రాము, ఉపాధ్యక్షుడు

చిత్ర బార్‌ను తెరవండి

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- మున్సిపల్ కమిషనర్‌కు అందించిన బార్ యజమాని



మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు హైకోర్టు ఆర్డర్ కాపీని అందించిన అడ్వకేట్, బార్ యజమాని జిందం మహేందర్

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని చిత్ర బార్‌ను మున్సిపల్ అధికారులు ఇటీవల సీజ్ చేయగా.. బార్‌ను తెరవాలని హైకోర్టు శనివారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. చిత్ర బార్ యాజమాన్యం ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ బకాయి ఉన్నందున మున్సిపల్ అప్పటి కమిషనర్ లావణ్య బుధవారం సీజ్ చేశారు. వెంటనే బార్ యజమాని జిందం మహేందర్ ఆన్‌లైన్‌లో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి మున్సిపల్ ఆఫీస్‌లో అప్పగించారు. అయినా బార్‌ను తెరవకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. బార్ తెరవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆర్డర్ కాపీని అడ్వకేట్‌తో సహా వెళ్లిన బార్ యజమాని జిందం మహేందర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు శనివారం మధ్యాహ్నం 11.20 గంటలకు అందించారు. అయినా అధికారులు బార్‌ను తెరవలేదు. రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగానే కోర్టు ఆదేశాలను సైతం లెక్క చేయకుండా.. జాప్యం చేస్తున్నారని స్థానికంగా చర్చ సాగుతోంది.

రాజన్నను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ



స్వామివారి ప్రసాదం అందించి సత్కరిస్తున్న పర్యవేక్షకుడు రాజు

వేములవాడ: వేములవాడ రాజన్నను సంగారెడ్డి ఎస్పీ రూపేష్ కుటుంబ సభ్యులతో శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. స్వామివారి దర్శనానంతరంవేదమూర్తుల మంత్రోచ్ఛరణ మధ్య పర్యవేక్షకులు రాజు స్వామి వారి ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు.

ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి



ప్రమాణ స్వీకారానికి తరలుతున్న ముదిరాజ్‌లు

రుద్రంగి: జిల్లా కేంద్రంలోని కల్యాణలక్ష్మి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన జిల్లా ముదిరాజ్ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి మండల ముదిరాజ్‌లు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలన్నారు. మండల ముదిరాజ్ అధ్యక్షుడు దాసరి అశోక్, నాయకులు గండి నారాయణ, పోగుల దేవయ్య, గండి అశోక్, పాల నర్సయ్య, జెంగిలి శ్రీకాంత్, రాగుల నరేశ్, రాణవేణి సందీప్, పోగుల రాజం, తునికి నర్సయ్య, దండవేని నర్సయ్య, తదితరులున్నారు.

'గోరుముద్ద' ప్రారంభం

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ప్రారంభించారు. ఉపాధ్యాయులు పి.తిరుపతి, జి.శ్రీకాంత్, బూట్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని కారు

బోయినపల్లి: మండలంలోని నీలోజిపల్లి ఆర్అండ్ఆర్ కాలనీ పరిసరాల్లో శనివారం రాత్రి బైక్‌ను గుర్తు తెలియని కారు ఢీ కొనడంతో కొదురుపాకకు చెందిన వేణు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. ఓ గుర్తు తెలియని కారు కరీంనగర్ వైపు నుంచి వేములవాడ వైపు వెళ్తోంది. వేణు బైక్‌పై కొదురుపాక వైపు వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వేణును చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

బోయినపల్లి: మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మండల సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ పేర్కొన్నారు. మాన్వాడలో నూతనంగా 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎస్ఎస్–1 ట్రాన్స్‌ఫార్మర్‌పై అధికలోడ్ పడి ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు తెలపగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుచేసి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థికి అభినందన



మణితేజను అభినందిస్తున్న ఎంఈవో భూక్య రాజు

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి మోడల్‌స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న కె.మణితేజ ఇంగ్లిష్ ఎలక్యూషన్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాడు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన ఇంగ్లిష్ ఎలక్యూషన్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఆరోస్థానంలో నిలిచి ప్రశంసాపత్రం నగదు పారితోషికం అందుకున్నట్లు ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్ తెలిపారు. శనివారం మణితేజను ఎంఈవో భూక్య రాజు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేముల మురళి, ఉపాధ్యాయులు శైలజ, భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్వీయ రక్షణపై మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ రమ్య శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయ డు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు మంజుల, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా చింతల పర్శరాం, ఉపాధ్యక్షుడిగా తాళ్లపెల్లి శేఖర్, కార్యదర్శిగా వేల్పుల తిరుపతిని నియమించినట్లు మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జింక వెంకటి, వామన్, చల్ల జితేందర్‌రెడ్డి, బోయిని నర్సయ్య, జలందర్, విజయ్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని కోరుట్లపేటలో యంగ్ స్టార్ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్కుటి శివశంకర్, ఉపాధ్యక్షుడిగా జల్లి సంతోష్, కోశాధికారిగా బర్కుటి సతీశ్, సలహాదారులుగా బర్కుటి సుమన్, సడిమెల సంతోష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు బాబు, లింగం, మధు, రవి, వంశీ, ప్రశాంత్, దినేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● నేడు మెగా వైద్యశిబిరం

ముస్తాబాద్: మండలంనిలోని గూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీపుల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చింతోజు శంకర్, కాంగ్రెస్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి తెలిపారు. గూడెంతోపాటు ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల ప్రజలు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్‌రావు, మాజీ ఎంపీటీసీ శ్రీధర్, ఎల్లాగౌడ్, దీటి నర్సింలు, గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

● సుద్దాలలో గంజాయి లభ్యం

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో గంజాయి లభ్యమైనట్లు సమాచారం. వేములవాడ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని రవాణా చేస్తుండగా సుద్దాల గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఓ వ్యక్తి పరారీ కాగా మరో వ్యక్తి రాజేశ్ వద్ద సుమారు 50 గ్రాముల గంజాయి లభ్యం కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

● మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా రాజు

బోయినపల్లి: తడగొండ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా బుర్ర రాజు, ఉపాధ్యక్షుడిగా చేపూరి లచ్చయ్య, వీరయ్య, కార్యదర్శి గణేశ్, కోశాధికారిగా మహిపాల్ ఎన్నికయ్యారు.

● ప్రమాదకర గుంతలు పూడ్చాలి

ఎల్లారెడ్డిపేట: మండలంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని బీజేపీ యువ మోర్చా జాతీయ కో–ఆర్డినేటర్ అనూష్ యాదవ్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో సత్తయ్యకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రాపెల్లివాగు వంతెనకు రెండువైపులా ఉన్న గుంతలను పూడ్చివేయాలన్నారు. రాగట్లపల్లి, బుగ్గరాజేశ్వరతండా,కిష్టునాయక్‌తండాల రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రయాణికులకు రక్షణ కల్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల పర్శరాములు, నాయకులు రవీందర్, రవి, గన్న బాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.

● కరపత్రం ఆవిష్కరణ

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లిలో శనివారం సుతారి సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్లలో 44 కార్మిక చట్టాలను ఎత్తివేసి 4 కోడ్‌లుగా విభజించి కనీస వేతనాలు అమలు చేయకుండా జీఎస్టీ పేరుతో కార్మికుల నడ్డి విరిచిందన్నారు. సుతారి సంఘం నాయకులు వెంకటేశం, బాలయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి : మండలంలోని బండపల్లి –ఎన్గల్ గ్రామాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డుకిరువైపులా ముళ్ల కంపలు ఏపుగా పెరిగి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తిప్పలు తప్పడం లేదు. ద్విచక్రవాహనాదారులకు ముళ్లచెట్లు తగిలి కింద పడిపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు ముళ్లచెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : నవ్య శ్రీ
ఆర్అండ్ బీ ఏఈ, చందుర్తి, సెల్ నెం:9392494019

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఘనంగా మార్కండేయ జయంతి



కోనరావుపేటలో పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేటలో మార్కండేయ శోభాయాత్ర



బోయినపల్లిలో ..



తంగళ్లపల్లి: మార్కండేయ ఆలయంలో హోమాలు

కోనరావుపేట: మండలకేంద్రంలోని శివభక్త మార్కండేయ ఆలయంలో త్రింశతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ మంచికట్ల రమేశ్, పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు చౌటపెల్లి వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, సంఘ నాయకులు మార్గం సత్తయ్య, హరి బాబు, గూడూరి శంకర్, నిత్యానందం, మహేశ్, కిరణ్, బోగ దేవదాస్, చక్రపాణి, విశ్వనాథం, శేఖర్, రాజు, సంజీవ్, సురేశ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డిని పద్మశాలీ నాయకులు సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. నాయకులు మచ్చ శ్రీనివాస్, రాజు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, గోనె ఎల్లప్ప, పెద్దూరి తిరుపతి, మునిగెల రాజు, చెన్నమనేని ప్రశాంత్, భరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ మార్కండేయస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దఎత్తున హోమం నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, భక్తులు, పద్మశాలీ సంఘం సభ్యులు స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు స్వామివారిని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, వైస్ చైర్మన్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

బోయినపల్లి: బోయినపల్లి, కొత్తపేట గ్రామాల్లో పద్మశాలీ సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేయుని చిత్రపటం వద్ద ఆచార్య భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోయినపల్లి, కొత్తపేట గ్రామ పద్మశాలీ సమాజ సేవాసంఘం అధ్యక్షుడు బిల్ల మల్లేశం, ద్యావనపెల్లి శ్రీహరి, సంఘం సభ్యులు ఉన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. పిల్లమారపు గంగాధర్, పద్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ మంచె లావణ్య, రాజేశం మహిళలకు హల్దీ, కుంకుమ కార్యక్రమం నిర్వహించి సుమారు 3 వందల మంది మహిళలకు మంగళహారతి ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో మార్కండేయ ఆలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సీఐ మొగిలి, ఎస్సై గణేశ్ ప్రత్యేక పూజలు చేశారు. పద్మశాలీ సంఘం అధ్యక్షుడు తడుక లక్ష్మీనారాయణ, మండల శాఖ అధ్యక్షుడు గూడూరి భరత్, లక్ష్మీనారాయణ, గౌడ మల్లేశ్, శ్రీకాంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట



రుద్రంగి: తమకు రక్షణ కల్పించాలంటూ ప్రేమజంట పోలీసులను ఆశ్రయించింది. మండలంలోని బడితండాకు చెందిన బానోతు మనోహర్ (21), అనంతపురం జిల్లా డీరేహాల్ మండలం కల్యాం గ్రామానికి చెందిన ఆశ (21)కు, హైదరాబాద్‌లో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ శుక్రవారం వివాహం చేసుకోగా తమకు రక్షణ కల్పించాలని కోరుతూ శనివారం రుద్రంగి పోలీసులను ఆశ్రయించినట్లు ఏఎస్సై కన్నీరాం పేర్కొన్నారు.

రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడి బరిలో కృష్ణారెడ్డి



కృష్ణారెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శనివారం నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా రెడ్డి సంఘం భవనంలో కృష్ణారెడ్డి తన అనుచరులతో ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్ష పదవికి దుమాలకు చెందిన గుల్లపల్లి నర్సింహారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాగా జిల్లా అధ్యక్ష పదవికి ఇప్పటివరకు నలుగురు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈనెల 12న జిల్లా రెడ్డి సంఘం పాలకవర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లిలో సింగం రంజిత్ కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ప్రారంభించారు. బీజేపీ నాయకులు సిరిసిల్ల వంశీ, క్రీడాకారులు సింగం చింటూ, రాము యాదవ్, రాజేశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.